

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు..!

## మెడికల్ హబ్‌గా రూపుదిద్దుకుంటున్న మహబూబ్‌నగర్

## ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్

## వీరన్నపేట, టిడిగుట్టలో బస్తీ దవాఖానాలు ప్రారంభం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైద్య రంగంలోనే విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, మహబూబ్‌నగర్ మెడికల్ హబ్‌గా రూపదిద్దుకుంటోందని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టిడి గుట్టలో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానాను, అదేవిధంగా స్థానిక వీరన్నపేటలో నూతనంగా నిర్మించిన బస్తీ దవాఖానాను మంత్రి ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న ఒక డాక్టర్ పోస్టుకు అదనంగా మరో పోస్టును కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు ముందు మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో పదిమంది వైద్యులు 20 మంది నర్సులు మాత్రమే ఉండేవారని ఇప్పుడు సుమారు వంద మందికి పైగా డాక్టర్లు, 400ల మందికి పైగా నర్సులు సేవలు అందిస్తున్నారని తెలిపారు. 2014కు ముందు అత్యవసర వైద్యం అవసరం అయితే హైదరాబాద్ వెళ్లేవారని గుర్తు చేశారు. క్రమంలో అప్పన్నపల్లి రైల్వేగేట్ పడటం వల్ల అనేకమంది ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. ప్రస్తుతం స్థానికంగానే అత్యధిక ఉచిత వైద్యం లభిస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ జనరల్ దవాఖాన పేద రోగులకు ఎంతో భరోసానిస్తుందన్నారు. రాబోయే ఏడాది కాలంలో పాత కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషల్ ఆసుపత్రి పనులు ప్రారంభించి గుండె, కిడ్నీ సహా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తామన్నారు. హైదరాబాద్ తర్వాత మహబూబ్‌నగర్ అనే స్థాయిలో వైద్య సేవలు అందించడమే కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడడమే తమ ధ్యేయమని మంత్రి స్పష్టం చేశారు. వైద్యులు సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు సేవలు అందించాలని కోరారు.



బస్తీ దవాఖానను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**జిజి హెచ్‌లో ఫిజియోథెరపి కేంద్రం...** మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఏర్పాటు చేసిన నూతన ఫిజియోథెరపి కేంద్రాన్ని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు.మోకాళ్ల నొప్పులు, కడరాల సమస్యలతో బాధపడు తున్న వయోవృద్ధులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కెసి నరసింహులు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ ఛైర్మన్ తాటి గణేష్, జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ రాంకిషన్, జిల్లా వైద్యాధికారి డా. కృష్ణ,మున్సిపల్ కమిషర్ ప్రదీప్‌కుమార్, డా.భాస్కర్ తదితరులున్నారు.



మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో ఫిజియోథెరపి కేంద్రాన్ని పరిశీలిస్తున్న మంత్రి

# బిఆర్ఎస్‌తోనే సుభిక్షమైన పాలన..!

కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు కరువు, కాటకాలతో అలమటిస్తూ ఆకలితో అల్లాడుతూ ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కాంగ్రెస్ పాలన అంటేనే కరువు కటాకాలకు నిలయమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గంలోని మన్ననూర్‌లో ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రూ.3.52 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రారంభించారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మసీదు, దేవాలయం, బస్టాండ్ నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో రూ.1.5కోట్ల అంచనా వ్యయంతో నూతన ఇండోర్ స్టేడియం, రూ.2కోట్ల నిధులతో ఎన్టీఆర్ మినీ స్టేడియం అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 150 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించారు. అనంతరం రూ.20కోట్లతో సకల సౌకర్యాలతో నిర్మించిన 100 పడకల ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, పార్లమెంట్ సభ్యులు, జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి, సీఎస్ఎంఎస్ ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలను అన్ని రకాలుగా అభివృద్ధి పరిచి ఆదుకుంటున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ***అచ్చంపేట, మే 30 ప్రభాతవార్త:***



మన్ననూర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి



డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే గువ్వల, ఎంపీ రాములు



100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే గువ్వల , ఎంపీ రాములుతో కలిసి ప్రారంభిస్తున్న మంత్రి



ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

- వైద్య సేవలు విస్తృత పర్చడమే సీఎం కేసీఆర్ లక్ష్యం
- వైద్య రంగానికి రూ.13వేల కోట్లు...
- డబుల్ బెడ్‌రూం, 100 పడకల ఆసుపత్రి ప్రారంభం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



పేదలకు ఉచిత వైద్యాన్ని అందించి కార్పొరేట్ తరహా వైద్య సేవలను 24గంటలు అందుబాటులో ఉంచేందుకు రూ.13వేల కోట్లు వైద్య రంగానికి కేటాయించినట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌కు వెళ్లే అవసరం లేకుండా అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలోని సూపర్ స్పెషాలిటి వైద్యం ప్రజలకు అందించేందుకు 100 పడకల ఆసుపత్రిని నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. రూ.20కోట్లతో సకల సౌకర్యాలు కలిగించే విధంగా 10 పడకల ఐసీయూ విభాగం, ఎమర్జెన్సీ విభాగం, డయాలసిస్ కేంద్రం సౌకర్యాలతో 140 పడకల ఆసుపత్రిగా మారిందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో గత పాలకుల పాలనలో చిన్న రోగం వచ్చిన హైదరాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి ఇవ్వడమే కాకుండా ఉమ్మడి పాలమూరు జిల్లాలో 5 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడమైందన్నారు. తెలంగాణ ఏర్పాటు కాకపోతే పాలమూరు జిల్లాకు 5 మెడికల్ కళాశాలలు వచ్చేవా అని ఆయన పేర్కొన్నారు. గత పాలనలో ఉమ్మడి పాలమూరు నుంచి పెద్ద నాయకులు ఉండేవారని, ఏ ఒక్క నాయకులు ప్రజల కష్టాల గురించి పట్టించుకున్న పాపన పోలేదన్నారు. వైద్య కళాశాల వచ్చిందంటే కళాశాలతో పాటు వైద్య విద్య అందుబాటులో ఉంటుందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఒక ఐసీయూ కేంద్రం కూడా ఉండేది కాదని, ప్రతి నియోజకవర్గంలో ఐసీయూ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వాసుపత్రుల్లో ఏప్రిల్ నెలలో 70శాతం ప్రసవాలయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఒకప్పుడు సర్కార్ దవాఖానాకు వైద్యం కోసం వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురయ్యేవారని, నేడు అలాంటి ఇబ్బందులు లేకుండా సర్కార్ దవాఖానాకు వెళ్తేనే అన్ని విధాల వైద్యం అందుతుందని, ప్రజలు సర్కార్ దవాఖానాలోనే ప్రజలు చేయించుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్షాలది రాద్ధంతమని, బీఆర్ఎస్‌ది పేదల అభివృద్ధి అని ఆయన తెలిపారు. దేశంలోని వైద్య రంగంలో సేవలు అందించడంలో తెలంగాణ రాష్ట్రం 3వ స్థానంలో నిలిచిందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో ప్రభుత్వం అందిస్తున్న సేవలు అనేకమని, కేసీఆర్ కిట్, న్యూట్రిషియన్ కిట్, ఆరోగ్య మహిళా క్లీనిక్‌లు, డయాలసిస్ కేంద్రాలు, బ్లెడ్ బ్యాంక్‌లు, సూపర్ స్పెషాలిటీల అనేక మెరుగైన వైద్య సేవలు పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో 50 వేల పడకలు నిర్మించబోతున్నామంటే అది కేవలం కేసీఆర్ దూరదృష్టి వల్లనే సాధ్యమన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 500 బస్తీ దవాఖానాలు ప్రారంభించి పేదల ఆరోగ్యంపై ప్రభుత్వానికి ఉన్న శ్రద్ద నిరూపించామని పేర్కొన్నారు. 3వేల పల్లె దవాఖానాలు గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందిస్తామన్నారు. హైదరాబాద్ నలుదిక్కులా పీఐఎమ్ ఆసుపత్రులతో కట్టుదిట్టమైన వైద్య సేవలు అందించబోతుమని, నిమ్స్ ఆసుపత్రిని 200 పడకల ఆసుపత్రిగా మార్చబోతున్నామని, వైద్యానికి లోటు లేకుండా సేవలు చేపడుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత మహిళల తాగునీటి కష్టాలు తీరి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు మహిళల పేర్లతో ప్రవేశ పెట్టి మహిళలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రానికి కరువు, వలసలు తప్ప ఏమి ఇవ్వలేదని, తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా సాగు నీరు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్లు ఇచ్చి ప్రజలను ఆరోగ్యవంతులుగా తయారు చేస్తూ ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్ ఇచ్చి 102 ద్వారా ఇంటికి సురక్షితంగా తల్లిబిడ్డలను చేర్చుతున్నారన్నారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లను పారదర్శకంగా జిల్లా యంత్రాంగం లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి అందించడం జరిగిందన్నారు. జూన్ నెలలో గృహలక్ష్మి పథకం ద్వారా స్వంత స్థలం ఉన్న లబ్దిదారులకు ఇళ్లు కట్టుకునే విధంగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, నాయకులు పత్యానాయక్, పోకల మనోహర్, సురేందర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ సుధాకర్ లాల్, తదితరులు ఉన్నారు.

# ఫ్రెండ్లీ పోలీస్‌తో అందరికి సమన్యాయం..!

- పోలీస్ శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నాం
- రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది
- పరిపాలన సౌలభ్యం కోసమే 33 జిల్లాల ఏర్పాటు
- హోం మంత్రి మహమూద్ అలీ
- రాజకీయాలకు అతీతంగా పేద ప్రజల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలు
- వనపర్తి జిల్లా విద్యా వైద్య వ్యవసాయ రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించాం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



జిల్లా ఎస్పీ కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు మహమూద్ అలీ, నిరంజన్‌రెడ్డి, డీజీపీ అంజనీకుమార్



డీజీపీ అంజనీకుమార్‌కు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



జిల్లా పోలీస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డీజీపీ అంజనీకుమార్



నూతన ఎస్పీ కార్యాలయం ముందు మంత్రులు, పోలీసు అధికారుల గ్రూప్ ఫోటో

**వనపర్తి ప్రతినిధి,మే30,ప్రభాతవార్త:**ప్రభుత్వ పోలీసు శాఖకు ప్రాధాన్యతనిస్తు అన్ని హంగులతో నూతన భవనాలను ఏర్పాటు చేయడం, ఫ్రెండ్లీ పోలీసు విధానం అమలు చేయడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎం.డి మహమూద్ అలీ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని ఎస్పీ కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ డీజీపీ అంజనీ కుమార్, మల్టీజోన్ ఐజీపీ షహనావాజ్ ఖాసీం, తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్, జిల్లా పరిషత్ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ... వనపర్తి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) కార్యాలయాన్ని 29.29 ఎకరాలలో , రూ.32 కోట్ల వ్యయంతో సువిశాల భవనాన్ని అన్ని హంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక విద్యుత్, తాగునీటి సమస్యలు పరిష్కారం అయ్యాయని, నల్గొండ జిల్లా లాంటి ప్రాంతాల్లో ఫ్లోరోసిస్ తో చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వారని, ప్రస్తుత రాష్ట్రంలో అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి సాధించినట్లు ఆయన వివరించారు. పోలీస్ శాఖలో తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6వేల మంది సిబ్బంది ఉండగా, ప్రస్తుతం 9వేల 600 మంది సిబ్బందిని నియమించినట్లు ఆయన సూచించారు. 10 జిల్లాలుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని సులభతరం చేస్తు 33 జిల్లాలుగా ఏర్పాటు చేసినట్లు తద్వారా ప్రతి గ్రామం, పట్టణ స్థాయిలలో గణనీయమైన అభివృద్ధి సాధించినట్లు ఆయన తెలిపారు. పోలీస్ శాఖలో షీ టీమ్‌లను ఏర్పాటుచేయడం,ఫ్రెండ్లీపోలీస్ విధానాన్ని అమలుచేయడం,అందరికీ సమన్యాయం జరిగేలా చట్టాలను రూపొందించడం వంటి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్ శాఖలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తు అన్ని పోలీస్ స్టేషన్‌లలో సిబ్బందిని నియమిస్తున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి భవిష్యత్తు ప్రణాళికలు, కార్యాచరణతో కార్యక్రమాలు అమలుచేస్తున్నారని,తద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం పలు రంగాలలో ఆదర్శంగా నిలుస్తున్నదని మంత్రి కొనియాడారు. వనపర్తి జిల్లాకు మెడికల్ కళాశాల, జెఎన్టీయూ కళాశాల మంజూరు కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తు తరాలకు విద్య,వైద్య, వ్యవసాయ రంగాలలో ఎంతో అభివృద్ధి సాధిస్తుందని ఆయన వివరించారు. రాజకీయా లకు అతీతంగా నిరుపేద ప్రజలకు సమన్యాయం జరిగే వి ధంగా జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన జిల్లా కలెక్టర్ కార్యా లయ సముదారం, జిల్లా ఎస్పీ కార్యాలయం మాదిరి ప్ర భుత్వ పాలిటెక్నికల్ కళాశాలలను అభివృద్ధి చేస్తామని ఆయ న అన్నారు. పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అంది స్తున్నారని, శాంతి భద్రతలు అమలుచేయడంలో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ కొల్లేటి దామోదర్ మాట్లాడుతూ... సుమారు రూ.2.5కోట్లతో మారుమూల ప్రాంతాలలో పోలీస్ స్టేషన్ ల నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. పూర్వపు పోలీస్ శాఖ, ప్రస్తుత పోలీస్ స్టేషన్‌ల నిర్మాణం ద్వారా మారుమూల ప్రాంతాల వారికి పోలీస్ సేవలు విస్తరించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో తెలంగాణరాష్ట్రం మొదటిస్థానంలో ఉన్నదని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ విధానం, షీ టీమ్‌ల ఏర్పాటు అమలు చేస్తున్న విధానం దేశానికే ఆదర్శంగా తెలంగాణ పోలీస్ శాఖ నిలుస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసేందుకు పోలీస్ శాఖ పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్పీ రక్షిత కె.మూర్తి అందిస్తున్న సేవలను అభినందిస్తు , ఉత్తమ సేవలు అందించడంలో తమ వంతు కృషి చేస్తున్నదని ఆయన కొనియాడారు. శాంతిభద్రతలు అమలు చేయడంలో పోలీస్ శాఖ నిర్విరామంగా కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు. నూతన ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

**మక్తల్,మే30 ప్రభాతవార్త:**ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం జిల్లా పరిధిలోని జాజా పూర్, బొమ్మనపాడు పాఠశాలలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. మన ఊరు మనబడి కింద జరిగే పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కోటకొండలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని వార్డులలో పర్యటించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అన్ని సబ్ సెంటర్లలో వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.ఆసుపత్రిలో ఎన్ని కాన్పులు జరుగుతున్నాయని ఈనెలలో ఎన్ని జరిగాయని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు రిజిస్టర్‌లో నమోదు చేసి రిపోర్టులు పంపాలన్నారు.ఎక్కువశాతం ఆసుపత్రులలోనే కాన్పులు జరిగేలా నార్మల్ డెలివరీ చేయాలన్నారు. గర్భిణీ ఇండ్లకు వెళ్లి బిపి, షుగర్ చెక్ చేయాలని ఆదేశించారు. ప్రతి బుధ వారం సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. కాన్పులు అయ్యాక బాలింతలకు టీకాలు ఇతర పరీక్షలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్ డా.సౌభాగ్య లక్ష్మి, డా.శైలజ, డా.బాలాజీ, సూపర్‌వైజర్లు ఎంఎల్‌హెచ్‌పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా పలువురికి గాయాలు..

**వీపనగండ్ల,మే30,ప్రభాతవార్త:** వెలగొండ గ్రామనికి చెందిన కొందరు పాతపల్లి లోని ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా గోవర్ధనగిరి మలుపు దగ్గర ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడిపోయింది. పలువురికి గాయాలయ్యాయి.



# రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలి

## గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త :** ఎస్సీ, ఎస్టీలకు ఎల్లవేళలా న్యాయం జరిగేలా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వం కల్పించిన రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాలులో జిల్లా ఎస్పీ సృజనతో కలిసి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ కొరకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులలో ఎఫ్ఐఆర్ రిజిస్టర్డ్ అయిన కేసులకు సంబంధించి పారితోషికం బాధితులకు అందజేయడం జరిగిందని, పెండింగ్‌లో ఉన్న వాటికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నుండి వారికి రావాల్సిన నష్టపరిహారం, ఇతర సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 4460మంది విద్యార్థులకు ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, స్కాలర్‌షిప్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లా ఎస్పీ సృజన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటి సమావేశంలో ఎస్సీ,ఎస్టీలకు న్యాయం జరిగేలా తమశాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై కేసులు వస్తే తప్పకుండా కేసు రిజిస్టర్ చేస్తున్నామని, వారిపై జరిగే దాడులు, ఇతర వేధింపులు తదితర వాటిని గుర్తించి వెంటనే కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు ద్వారా ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గట్టు, కెటిదొడ్డి మండలాలలో బాల కార్మిక నిర్మూలన కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తల్లి దండ్రులు పిల్లలను పనికి పంపకుండా బడికి పంపేలా వారిలో అవగాహన తీసుకువచ్చేందుకు టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటి సభ్యులు వారికున్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో డీఎస్పీ రంగస్వామి,ఎస్సీ సంక్షేమ అధికారి శ్వేతా ప్రియదర్శిని, ఈడి ఎస్సీ కార్పోరేషన్ రమేష్‌బాబు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందునాయక్, ఉద్యావనశాఖ అధికారి అక్బర్, డిటిడిఓ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబక్ష్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విశ్వరేఖ, వరలక్ష్మి, మానిటరింగ్ కమిటి సభ్యులు మణి రాజ్, బుడకల ప్రకాష్ పాల్గొన్నారు.

## దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదం...

**కల్వకుర్తి, మే 30 ప్రభాతవార్త:**దైవ కార్యక్రమాలు సమాజ శాంతికి దోహద పడుతాయని కుర్మిద్ద గ్రామ సర్పంచ్ అన్నారు. కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో శ్రీశ్రీ భూలింగేశ్వర, పోచమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలను ఈ నెల 29న వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. మంగళవారం విగ్రహాల ఊరేగింపు, మండ పూజలు, గణపతి హోమము, మండ పూజ, మంత్రపుష్పంతో పాటు తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.



ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవతలకు గ్రామస్తులు భోనాలను సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ మార్గాన్ని అనుసరించి కుటుంబంలో, సమాజంలో సుఖ సంతోషాలు విరజిల్లుతాయని, అధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు దైవ్య చింతన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం..

### తోటి విద్యార్థి కూతురు చదువుకు భరోసా.. 50 వేల ఆర్థిక సాయం అందజేత

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త :** హన్వాడ ప్రభుత్వ పాఠశాల 2023 10వ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. తమతో పాటు కలిసి చదువుకున్న తోటి విద్యార్థిని నర్మదా గత ఎనిమిది సంవత్సరాల కిందట మరణించింది. ఇటీవలే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో భాగంగా ఆమె కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు. ఈ మేరకు 75 మంది పూర్వ విద్యార్థులంతా కలిసి నర్మదా కూతురు వైష్ణవి పేరుపై రూ.50 వేలు ఎపిజివిబి బ్యాంకులో డిపాజిట్ చేశారు.



వైష్ణవికి భవిష్యత్తులో చదువులకు ఆటంకం కలిగినచో తమ వంతుగా 2003 బ్యాచ్ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈసందర్భంగా వైష్ణవి తన తల్లితో పాటు చదువుకున్న వారందరికి రుణపడి ఉంటానని పేర్కొన్నది. కార్యక్రమంలో వెంకన్న, మమత, శారద,ప్రవీణ్‌గౌడ్, శ్రీనివాసులు యాదవులు, రవిందర్, బురాన్, కేశవులు, బాలయ్య పాల్గొన్నారు.

## మల్దకల్ దేవాలయంలో అన్నమయ్య సంకీర్తనలు

**మల్దకల్,మే 30 ప్రభాతవార్త :** మల్దకల్ శ్రీస్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం అన్నమయ్య సంకీర్తనలు ఆలపించారు. ప్రముఖ కవి, గాయకుడు గద్వాల చంద్రశేఖర్‌రావు ఆధ్వర్యంలో ప్రతి గుడిలో అన్నమయ్య వెన్నెల పాటల పాట కార్యక్రమం అన్నమయ వాణి లలిత సంగీత విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించారు. అంతకుముందు దేవాలయ ఛైర్మన్ ప్రహ్లాదరావు వారిని సాదరంగా ఆహ్వానించి దేవాయంలో పూజలు నిర్వహించి అన్నమయ్య సంకీర్తనల పాటల కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనంతరం స్వామివారి శేషవస్త్రంతో వారిని సత్కరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ప్రతి దేవాలయంలో అన్నమయ్య సంకీర్తనలు ఆలపించాలనే విధంగా తాము దేవాలయాలు పర్యటిస్తున్నట్లు తెలిపారు.

## కిరాణా మర్చంట్ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్‌రెడ్డి

**మక్తల్,మే 30 ప్రభాతవార్త :** మక్తల్ పట్టణంలోని గుర్లపల్లి రోడ్డులో గల కిరాణా జనరల్ కన్ఫెక్షన్ అసోసియేషన్ బిల్డింగ్‌లో మంగళవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షునిగ వి.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మనసాని నాగరాజ్, కోశాధికారి మేడిశెట్ట పవన్‌కుమార్, అదనపు కార్యదర్శులు అబ్దుల్ రవుఫ్, ఎ.రంగనాథ్, సహాయ కోశాధికారి కలవల కిశోర్, వెంకటేష్, పూరి రమేష్‌లను ఎన్నుకున్నారు. అనంతరం పడమటి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర అన్నదానం చేయడం జరిగింది.



కార్యక్రమంలో గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు వి.రవికుమార్, గౌరవ అధ్యక్షులు సి. నూర్‌పాషా, రఘుప్రసన్నభట్, సలహాదారులు అలంపల్లి విజయ్‌కుమార్, మనసాని సురేష్, ఎన్. ప్రభాత్‌తోపాటు ఆల్ మర్చంట్, డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్, వస్త్ర వ్యాపార అసోసియేషన్ పర్టిలైజర్, బాల్చేడ్ మల్లికార్జున్, కిరాణా జనరల్ కన్ఫెషనరీ సంఘ సభ్యులు ఆర్కె నసీరుద్దిన్, వి.నరేష్, అశోక్, బసంత్‌రెడ్డి, రాకేష్, నాగేష్, లక్ష్మణ్, బసయ్య, ప్రభాకర్, రాములుగౌడ్, సిద్ధు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండ... సీఎం రిలీఫ్ ఫండ్:ఎమ్మెల్యే

**కల్వకుర్తి, మే 30 ప్రభాతవార్త:**బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనారోగ్యంతో, ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై వైద్యం చేయించుకోలేని నిస్సాహాయ స్థితిలో ఉండి ప్రాణాలు కోల్పోతున్న వారిని బ్రతికించాలనే ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎం రిలీఫ్ ఫండ్ పథకాన్ని ప్రవేశపెట్టి అభాగ్యులకు అండగా నిలుస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి మండలంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధిత లబ్ధిదారులకు అందించారు.



కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన సాత్విక్ రెడ్డి రూ.1లక్ష, తిమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన సైదులుకు రూ.3లక్షలు, రాకేష్ రూ.32వేలు, మార్చాలకు చెందిన శేఖరయ్యకు రూ.36వేలు, వెంకటాపూర్ జానకమ్మకు రూ.12వేలు, కల్వకుర్తికి చెందిన కృష్ణచారికి రూ.18వేలు, యంగంపల్లికి చెందిన శ్రీనివాసులుకు రూ.1,25లక్షలు, కుర్మిద్దకు చెందిన అంజయ్యకు రూ.28వేలు, శివకు రూ.18వేలు, కృష్ణయ్యకు రూ.16వేలు చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు తదితరులు ఉన్నారు.

## శివకుమార్‌కు యూట్యూబ్ నుంచి అవార్డు...

**కల్వకుర్తి, మే 30 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన యువకుడు శివకుమార్ వ్యవసాయ విద్యార్థి రైతుల కోసం ఎన్నో యూట్యూబ్ వీడియోస్ చేస్తూ ఎన్నో రాష్ట్రాలు పర్యటించి కొత్త సాగు పద్దతులపై, రైతులు సాగు చేస్తున్న సాగును మిగతా రైతులకు తెలియపరుస్తూ అవగాహన కల్పిస్తున్నారు. రైతులను అవగాహన కల్పించేందుకు సొంతంగా వీడియోలు చేస్తున్న సందర్భంగా శివకుమార్‌కు అమెరికా నుంచి యూట్యూబ్ ద్వారా సిల్వర్ ప్లే బటన్ అవార్డును అందించారు. ఈఅవార్డు రావడం పట్ల రైతులు, పలువురు అభినందించారు. శివకుమార్ మాట్లాడుతూ యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చునని, కృషితో ముందుకు సాగాలని, రైతులకు భవిష్యత్తులో మరింత సమాచారాన్ని అందించి వ్యవసాయంలో మెళుకవులను అందిస్తానన్నారు.



# ఆర్యవైశ్యులకు అండగా ఉంటా...

**-తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్‌రావు**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 30 ప్రభాతవార్త:**ఆర్యవైశ్యులు ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేసి ఎళ్లవేళలా అండగా ఉంటానని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు రాజకీయాల్లో కూడా రాణించి ప్రజలకు సేవ చేసే గుణం కల్పించుకోవాలని ఆయన సూచించారు. శ్రీశైల మల్లిఖార్జున స్వామి సన్నిధిలో ఆర్యవైశ్యులకు నిరంతర సేవలందించేందుకు నిర్మితమైన ఆర్యవైశ్య దివ్య సేవాధామం టీ.జి.లక్ష్మి వెంకటేష్ భవన్, శ్రీ మల్లిఖార్జున అన్నదానసత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో 2వ రోజు కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్‌రావు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి నిర్వహించిన యజ్ఞ, హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ సమాజంలో సేవా భావంతో ఆర్యవైశ్యులు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు నిర్వర్తించాలన్నారు. ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందితేనే సమాజాభివృద్ధి చెందుతుందని భావించిప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన అన్నారు. ఆర్యవైశ్య దివ్య సేవా ధామ ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సత్రం అధ్యక్ష కార్యదర్శులు, డైరెక్టర్లు పుష్పగుచ్ఛలతో స్వాగతం పలికి అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోలను బహుకరించి మంత్రులకు పట్టు పంచెలను అందించారు. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పుణ్య దంపతులకు పట్టు పంచె, పట్టు చీరలను బహుకరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, ఆర్యవైశ్య బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.



మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలకు స్వాగతం పలుకుతున్న దృశ్యం



మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిలను సన్మానిస్తున్న దృశ్యం



మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దంపతులను సన్మానించి పట్టు వస్త్రాలను బహుకరిస్తున్న దృశ్యం

### సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటి ఉమ్మడి మహబూబ్‌నగర్

## జిల్లా ఇంఛార్జి మండల అధ్యక్షుడు నియామకం

**నారాయణపేట ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజన ఆదేశానుసారం ఆర్‌టిఐ పిసి రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంఛార్జిగా వెంకటేష్ యాదవ్‌ను, అలాగే దామరగిద్ద మండల అధ్యక్షుడిగా పెద్ద అబ్దుల్ సిలార్‌ను నియమించి, నియామక పత్రం ఇవ్వడం జరిగింది. సమాచారహక్కు చట్టం పరిరక్షణ కమిటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అన్ని కమిటీలు వేసి యువకులను చట్టాల పరంగా అవగాహన కలిగి కల్పించి, వాళ్లలో చైతన్యం కలిగించి, ప్రశ్నించే వ్యక్తులుగా తయారుచేసి సమాజంలో అన్యాయంను అవినీతిని నిర్మూలించడమే సమాచారహక్కు చట్టం పరిరక్షణ కమిటి పని చేస్తుందని అన్నారు.



మండల అధ్యక్షుడికి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

అలాగే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో గత రెండేళ్ల క్రితం చీఫ్ కమిషన్ కార్యాలయంలో గత రెండేళ్ల క్రితం చీఫ్ కమిషనర్ తన పదవి విరమణ అయినప్పటికి వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడం, అలాగే ఈ ఏడాది ఫిబ్రవరిలో మిగతా కమిషనర్లు కూడా పదవి విరమణ తీసుకోవడం వలన సమాచార కమిషన్ కార్యాలయంలో 9000ల అప్పిల్లు పెండింగ్‌లో ఉన్నాయి. కావున తక్షణమే కమిషన్‌లను నియమించి, పాలనలో పారదర్శకత రావడం వలన అవినీతిని అరికట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో లాలప్ప, శ్రీను, నవీన్, రమేష్, విజయ్, లడ్డు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..

**మక్తల్,మే 30 ప్రభాతవార్త :** ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్పై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి డ్రగ్స్ మద్యం, ధూమపానం మొదలైనవి వాడటం వలన మానసిక,శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడి దొంగతనాలకు పాల్పడి తద్వారా అసాంఘిక కార్యకలాపాలు చేస్తూ చివరికి ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. యువత మద్దు పదార్థాలకు ఆకర్షితులై బానిసలు కావడం జరుగుతుంది. అనంతరం అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుంది. చాలామంది డబ్బులేక దొంగతనాలకు, దోపిడీలకు పాల్పడడం జరుగుతుంది. అనేక రోగాల బారినపడి జీవితాలను నాశనం చేసుకోవడం జరుగుతుందని అందువలన ప్రజలకు వాటికి దూరంగా ఉండి మంచి అలవాట్లను అలవర్చుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని అవగాహన కల్పించారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని, తక్కువ ధరకే ఆన్‌లైన్‌లో వస్తువులు దొరుకుతున్నాయని చాలా మంది తెలియకుండా డబ్బులు పంపించడం జరుగుతుంది. ఆన్‌లైన్ రుణయాప్స్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని లోన్స్ తీసుకోవడం వలన వాళ్లు పెట్టే బాధలను భరించలేక చాలామంది చనిపోవడం జరుగుతుందని అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండి తోటివారికి అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాల నుండి మోసపోతే వెంటనే 1930, 100కి డయల్ కాల్‌చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎస్పై ఆంజనేయులు హెడ్‌కానిస్టేబుల్ వెంకట్‌రాములు, హోంగార్డు శ్రీనివాసులు, యువత పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలో దశాబ్ది వేడుకలు నిర్వహించాలి..

**- సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై సీరియస్**

**వెల్దండ, మే 30 ప్రభాతవార్త:**ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను వైభవంగా నిర్వహించాలని స్పెషల్ అఫీసర్ పత్యానాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో ప్రగతి చాటేలా ఘనంగా నిర్వహించాలని, రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. రైతు దినోత్సవం రోజు రైతు వేధికల్లో వేడుకలు నిర్వహించాలని, రైతు వేధికల వద్దకు రైతులను తీసుకొని రావాలన్నారు. ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న చెరువుల వద్ద బతుకమ్మ బోనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కట్టమైసమ్మకు పూజలు నిర్వహించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ అఫీసర్ పత్యనాయక్

సమావేశానికి డుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పెషల్ అఫీసర్ సీరియస్ అయ్యారు. సమావేశంలో ఎంఈఓ శంకర్‌నాయక్, ఏఓ మంజుల, ఎపీఎం రాములునాయక్, ఇరిగేషన్ ఏఈ తిరుపతినాయక్, ఎపీఓ ఈశ్వర్‌జీతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిపై రెడ్‌చిల్లీస్ హోటల్‌లో ఛైర్లు, ఇనుపరాడ్లతో దాడి



ధర్నా చేస్తున్న ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి



పోలీసులతో గొంగళ్ల రంజిత్‌కుమార్ వాగ్వాద దృశ్యం

**గద్వాల ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త :** నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ అనుచరులు ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డిపై పట్టణంలోని రెడ్‌చిల్లీస్ హోటల్‌లో ఛైర్లు, ఇనుప రాడ్లతో దాడిచేయగా తీవ్ర గాయాలయ్యాయి. దాడి చేసిన వారిని అరెస్టు చేయాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

**భారీగా చేరుకున్న టిఆర్ఎస్ నాయకులు ...** గద్వాల సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. భారీగా చేరుకున్న టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ జిల్లా కార్యాలయం ధ్వంసం చేస్తూ కార్ల అద్దాలు పగులగొట్టి రంజిత్‌కుమార్‌ను బయటికి రావాలని సవాల్ విసిరారు. ఈసంఘటనతో గొంగళ్ల రంజిత్‌కుమార్, కార్యకర్తలు భారీ ఎత్తున గద్వాల పట్టణం చేరుకున్నారు. తమ కార్యాలయంపై దాడిచేసిన బిఆర్ఎస్ నాయకులపై వెంటనే కేసు నమోదు చేయాలంటూ పోలీసులతో గొంగళ్ల రంజిత్‌కుమార్ వాగ్వాదానికి దిగారు. కృష్ణవేణి చౌరస్తాలో భారీగా ప్రజలు రావడంతో గద్వాలలో కృష్ణవేణి చౌరస్తాలో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గద్వాలలో గొడవతో మొదలైన రాజకీయ వేడి ఏ విధమైన పరిణామాలు చూడవలసి వస్తుందోనని గద్వాల పట్టణవాసులు బిక్కుబిక్కుమంటున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..



**నవాబ్‌పేట,మే 30 ప్రభాతవార్త :** మండలంలోని ఎన్మన్‌గండ్ల గ్రామానికి చెందిన సావిత్రి (38) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి, మాజీ జిల్లా అధికార ప్రతినిధి జనుంపల్లి దుష్యంత్‌రెడ్డి ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని ఆమె ఆరోగ్య ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు డా.మీనాక్షి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హమీద్, యువజన నాయకులు చిన్నరాజు పాల్గొన్నారు.

## గురుకులలో సత్తా చాటిన విద్యార్థులు..

**చిన్నచింతకుంట,మే 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సాందీప ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు గురుకులంలో సత్తా చాటారు. పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు ఐదో తరగతి ప్రవేశ పరీక్ష రాయగా 13 మంది విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య, ప్రిన్సిపల్ కృష్ణయ్యలు తెలిపారు.

## ఘనంగా పోచమ్మతల్లి బోనాలు



**మద్దూరు,మే 30 ప్రభాతవార్త :** మద్దూరు మండల కేంద్రంలోని పలు గ్రామ పంచాయతీలలో గొర్లొనిబావి గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న పోచమ్మ తల్లి బోనాలను మంగళవారం రోజు ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో ఊరు జనం మొత్తం యాసంగి పంటలు ముగించుకున్న తర్వాత పోచమ్మ తల్లికి బోనాలు చేసి సమర్పించారు. బోనాలు ఎత్తుకుని పోచమ్మ భక్తి పాటలతో గుడి దగ్గరికి వెళ్లి బోనం అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, ఆడపడుచులు పాల్గొన్నారు.

## కర్రతో దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**వెల్దండ,మే 30 ప్రభాతవార్త:**వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దువ్వాసి చెన్నయ్య అతని కుటుంబ సభ్యులతో ఈ నెల 29న రాత్రి 9 గంటల సమయంలో మాట్లాడుతుండగా కులస్థులైన దువ్వాసి మీనయ్య వారి వారి పాత కక్ష్యలను దృష్టిలో పెట్టుకొని అకారణంగా చెన్నయ్యపై కర్రతో దాడి చేశారు. దీంతో చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## మంత్రి రాకతో బీజేపీ నాయకుల అరెస్ట్



**అచ్చంపేట, మే 30 ప్రభాతవార్త:**అచ్చంపేట నియోజకవర్గంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పర్యటన సందర్భంగా ముందస్తుగా బీజేపీ నాయకులను అరెస్ట్ చేశారు. అచ్చంపేటలో ప్రభుత్వాసుపత్రి, ఉమా మహేశ్వర ప్రాజెక్టు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలకు విచ్చేస్తున్న హరీష్‌రావు అడ్డుకునేందుకు ప్రయత్నిస్తారని ముందస్తుగా అరెస్ట్ చేయడమేమిటని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రశ్నించారు. మంత్రి హరీష్‌రావు 2018 ఎన్నికలకు రెండు నెలల ముందు అమ్రాబాద్ కళాశాల గ్రౌండ్‌లో అమ్రాబాద్, పదర మండలాలకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీలు నేరవేర్చకుండా ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారన్నారు. ఎమ్మెల్యే 2 మండలాలకు సాగునీరు అందిస్తానని, లక్ష్మిచెన్నకేశవస్వామి ప్రాజెక్టును తీసుకొస్తానని హామీ ఇచ్చి నేటి వరకు శంకుస్థాపనలు కూడా చేయలేదని దుయ్యబట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా అమ్రాబాద్, పదర మండలాల రైతులను, ప్రజలను మంత్రి, ఎమ్మెల్యేలు మభ్య పెట్టడానికి కంకణం కట్టుకొని మరోసారి మోసం చేసేందుకు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల పేరిట పర్యటించడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని, ప్రజలందరు చైతన్యవంతులు కావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అమ్రాబాద్ మండల అధ్యక్షులు రాజు, నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌడ్, రాజుగౌడ్, కార్తీక్, సతీష్‌గౌడ్, మురళికృష్ణలను అరెస్ట్ చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

## కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి



కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని దీక్ష చేస్తున్న, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్,మే 30 ప్రభాతవార్త:** జిల్లాలోని పెద్ద గ్రామమైన కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని కోటకొండ మండల సాధన సమితి ఆధ్వర్యంలో కోటకొండ గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి రాము, బిజెపి రాష్ట్ర నాయకులు చెంచా శ్రీనివాసులు మాట్లాడుతూ కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని మండల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలు మంగళవారానికి 21 రోజుకు చేరుకుంది. మంగళవారం నిర్వహించిన దీక్షలో వాహనాల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరానికి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ జయలక్ష్మి మండల సాధన సమితి కో కన్వీనర్ సిపిఐ ఎంఎల్ ప్రజపతి జిల్లా నాయకుడు బి. యాదగిరి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాములు, హాజి, ఎ. నరసింహులు, భీమేష్, కో కన్వీనర్ ప్రవీణ్, చెన్నప్పలు దీక్షలో పాల్గొన్నారు.

## మంత్రికి ఘన సన్మానం



హోం మంత్రిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు వజ్రాల రమేష్

**వనపర్తి టౌన్, మే30, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో నూతన ఎస్పీ కార్యాలయం ప్రారంభించడానికి విచ్చేసిన హోం మంత్రి మహమ్మద్ అలీని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య బోధన

**పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించేందుకు ఎన్‌బిఎ గుర్తింపు రావడం హర్షణీయం : గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**



కలెక్టర్‌ను కలిసిన పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది

**గద్వాల ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించేందుకు ఎన్‌బిఎ గుర్తింపు రావడం హర్షణీయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో గద్వాల సమీపంలోని గోనుపాడు వద్ద గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ టి. రామ్మోహన్, ఏఓ సిద్దిలింగయ్య తమ పాఠశాలకు ఎన్‌బిఎ గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా పాలిటెక్నిక్ కళాశాలలో మార్చి 31,ఏప్రిల్ 1,2 2023 ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ న్యూఢిల్లీ వారు మూడు రోజులపాటు తనిఖీ చేసి, 5 సంవత్సరాల నుండి విద్యాబోధన, అన్ని వసతులలో పేరు పొందిందని ఎన్‌బిఎ గుర్తిందపు రావడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ గుర్తింపు రావడంలో రెండు కోర్సులు ఉన్నాయని డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, డిప్లమా ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ మూడు సంవత్సరాల కాలపరిమితితో ఉన్న ఈ కోర్సులు రావడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈగుర్తింపు వల్ల ప్రయోజనాలు గతఐదు సంవత్సరాలలో అత్యంత నాణ్యమైన విద్య బోధన కొనసాగుతున్నందున దానినిపరిగణనలోకి తీసుకున్నారని తెలిపారు. ఈసంవత్సరం నుండి చదివిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో నిండుగా ఉంటాయని తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్‌లో అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. కళాశాలకు అధిక నిధులు మంజూరు అవుతాయని దేనితో మౌలిక వసతుల కల్పనకు వీలు కలుగుతుందని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకై స్టాపర్స్ ఏర్పాటు



ప్రమాదాల నివారణకు స్టాపర్స్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

**మక్తల్,మే 30 ప్రభాతవార్త:** మాగనూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 167పై రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, వాహనాల వేగ నియంత్రణ కొరకు డ్రమ్స్‌తో వేగ నియంత్రణ స్టాపర్స్ జిగ్‌జాగ్ రూపంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా సిఐ సీతయ్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల్లో భాగంగా మక్తల్ సర్కిల్ పరిధిలో మంగళవారం మాగనూరు జాతీయ రహదారి 167 పై వాహనాల వేగ నియంత్రణ కొరకు జిగ్‌జాగ్ స్టాపర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని వాహనదారులు వాటిని గమనించి మితిమీరిన వేగంతో ప్రయాణించకుండా స్పీడ్ లిమిట్ 80 కి.మీ. దాటకుండా ప్రయాణం చేసి క్షేమంగా గమ్యస్థానం చేసుకోవాలని సిఐ తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్టు తప్పకుండా వినియోగించాలని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, రోడ్డుపై వెళ్లే సమయంలో సైన్‌బోర్డ్సు గమనిస్తూ వెళ్లాలని, రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయ రాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సిఐ తెలిపారు.

## సేవా కార్యక్రమాలు చేస్తున్న కృష్ణ సాగర్‌ను అభినందించిన మంత్రి, డీజీపీ



కృష్ణ సాగర్‌ను అభినందిస్తున్న దృశ్యం

**వనపర్తి టౌన్,మే30,ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న కృష్ణ సాగర్ 10 సంవత్సరాల నుండి పర్యావరణ పరిరక్షణలో, సామాజిక సేవలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లావ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ తనతోపాటు ఎంతో మందిని భాగస్వాములను చేస్తు పోలీస్ శాఖ తరపున రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, డీజీపీ అంజనీకుమార్‌యాదవ్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ముందు కృష్ణ సాగర్‌కు కావాల్సిన సదుపాయాలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐజీపీ షాన్వాస్ ఖాసీం, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ రక్షిత కె.మూర్తి, ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీఆనంద్‌కుమార్‌రెడ్డి, జిల్లాఫారెస్టు అధికారి డీఎఫ్‌వో నవీన్ కుమార్, విష్ణు సాగర్, జిల్లా పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కూతురు వివాహ వేడుకకు హాజరైన సింగిరెడ్డి వాసంతి

**- పేదింటి ఆడ కూతురు వివాహానికి రూ.25వేల ఆర్థిక చేయూత**



వివాహ వేడుకకు హాజరై ఆర్థిక సాయం అందజేస్తున్న సింగిరెడ్డి వాసంతి

**పెద్దమందడి,మే30,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మనిగిల్ల గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు సుంచారమోని వెంకటయ్య కూతురి వివాహ వేడుకల సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి హాజరయ్యారు. పేదింటి ఆడ కూతురు వివాహానికి రూ. 25వేలరూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. పెళ్లి కూతురు కుటుంబ సభ్యులు మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణిగిల్ల గ్రామ ఉప సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్, మనిగిల్ల గ్రామ రైతు సమన్వయ అధ్యక్షుడు పోతుల రామిరెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ నరసింహరెడ్డి, సీనియర్ నాయకులు సుంచరమోని రాములు, కొముులయ్య, సుంచరామోని తిరుపతయ్య, మందడి శ్రీను, సాయికుమార్, మహేష్ యాదవ్, విజయ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన పెద్దమందడి యువకులు



మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న యువకులు

**పెద్దమందడి,మే30,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాల అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పెద్దమందడి మండల పరిధిలోని చిలకటోనిపల్లి , పెద్దమందడి, చిన్నమందడి, వెల్టూరు వివిధ గ్రామాలకు చెందిన బేడ బుడగ జంగాల యూత్ దాదాపు 60 మంది యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ... మంత్రి నిరంజన్‌రెడ్డి నాయకత్వం అభివృద్ధి పనులు నచ్చి మేము కూడా మీతో పాటు నడిచి భారీ మెజార్టీలో భాగస్వామ్యం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, మండల రైతు సమన్వయ అధ్యక్షుడు రాజప్రకాష్ రెడ్డి, మండల సింగిల్‌విండో ప్రెసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, వెల్టూరు మహేష్, బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు పలుస శ్రీనివాస్ గౌడ్, సోషల్ మీడియాకార్తిక్, రజకసంఘం అధ్యక్షుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి.. రానుంది కాంగ్రెస్ ప్రభుత్వమే

**■ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట,మే30 ప్రభాతవార్త:** గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మోసం చేసి గద్దెనెక్కేందుకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆరోపించారు. దళిత సీఎం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వంటి పలు హామీలను నేరవేర్చకుండా వాటిని తుంగలో తొక్కి మళ్లి గద్దెనెక్కేందుకు ఊరూరా మాయమాటలు చెప్పి ప్రలోభాలకు గురి చేసేందుకు పాల్పడుతున్నారని, బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న జిమ్మిక్కులను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేయాలని వంశీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై ప్రసంగించారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసినటువంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లోని విషయాలను ఇంటింటికి తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం, పాలకులకు ఎన్నికలు రాగానే అభివృద్ధి సంక్షేమ పథకాలుగుర్తుకొచ్చి గ్రామాల్లో పర్యటిస్తూ... మేముంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచిస్తూ మరోసారి మోసం చేయడానికి వస్తున్నారని, అలాంటి నాయకులతో జాగ్రత్తగా ఉండి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అచ్చంపేట, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ప్రజలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇవ్వడంలో ముందు వరుసలో ఉందని, హామీలను నేరవేర్చడంలో మాత్రంనిర్లక్ష్యం వహిస్తూ ప్రజలను, రాష్ట్రాన్ని నట్టేట ముంచుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, నాయకులు నరసయ్యయాదవ్, బుచ్చి రాములు, కేవీఎన్‌రెడ్డి, పండిత్‌రావు, శ్రీనివాసులు, గౌరిశంకర్, చంద్రమోహన్, లచ్చునాయక్ తదితరులు ఉన్నారు.

## అస్తవ్యస్థంగా డ్రైనేజీ

**◆ సమస్యలకు నిలయంగా ఒకటవ వార్డు**



ఒకటవ వార్డులో నిలిచిన మురుగునీరు



**మక్తల్,మే 30 ప్రభాతవార్త:** మక్తల్ మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు బాపూజీనగర్‌లో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్ల మధ్యలో వర్షంనీళ్లు చేరి పాములు, తేళ్లు రావడం జరిగిందని ఒకటవ వార్డు కౌన్సిలర్ శ్వేత విష్ణువర్ధన్‌రెడ్డి, సోషల్ మీడియా గ్రూపులలో పెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే విషయాన్ని గత నెలరోజుల నుండి మున్సిపల్ కమిషనర్‌కి ఎన్నిసార్లు విన్నవించినా, ఎటువంటి చర్య తీసుకోవడం లేదన్నారు. మక్తల్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిపించడం కొరకు నిత్యం ప్రజల మధ్య ఉంటూ వార్డు సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు అభివృద్ధికి సహకరించకుండా ఉంటున్నారని అన్నారు. వర్షం వస్తే చాలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ఇళ్లమధ్యలో మురుగునీరు పారుతుందని వాటిని సక్రమంగా నడుపుదామంటే మున్సిపల్ కమిషనర్ సహకరించడం లేదని అన్నారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే మక్తల్ మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని ఒకటవ వార్డు అభివృద్ధికి జిల్లాకలెక్టర్ ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధికి సహకరించాలని అన్నారు.

# సమస్యలు పరిష్కరించడంలో నాన్చివేత ధోరణి వీడాలి

**- గద్వాల కృష్ణ, ఎంఈఎస్ జాతీయ ఉపాధ్యక్షులు**



మాట్లాడుతున్న ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ

**వనపర్తి టౌన్,మే30,ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవనంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా ముఖనయ నాయకుల సమావేశాన్ని బొల్లి వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 10 సం.లు అవుతున్న నేటికి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో నాన్చివేత ధోరణి అవలంభిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ ఇచ్చి విద్యారంగంలో వేలాదిగా ఖాళీలుఉన్నా గజిటెడ్‌ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారుల స్థానాలను, జెఎల్ పోస్టులను, ప్రమోషన్ల ద్వారా నింపాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగులకుఇవ్వాల్సిన మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు.

# రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**◆ అదనపు కలెక్టర్ సీతారామారావు**



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సీతారామారావు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,మే 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 2న నిర్వహించనున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవరణ దినోత్సవ వేడుకల విషయమై మంగళవారం ఆయన తన చాంబర్‌లో సంబంధిత జిల్లా అధికారులు, తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల జిల్లాస్థాయి కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా జూన్ రెండో తేదీ ఉదయం 8 గం.లకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆర్‌అండ్‌బి చౌరస్తా వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారని, అనంతరం 9 గం.లకు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి జిల్లా ప్రజలనుద్దేశించి సందేశం ఇస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత గత తొమ్మిది సంవత్సరాలలో జిల్లా సాధించిన ప్రగతిపై వివిధ శాఖలు ఏర్పాటు చేసే స్టాళ్లను తిలకిస్తారని ఆయన తెలిపారు. ఇందుకుగాను జిల్లా అధికారులు వారి వారి శాఖల ద్వారా చేపట్టే కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని, రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అతిథులందరినిఆహ్వానించాలని, ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు, అధికారులందరు ఈ వేడుకలలో భాగస్వాములయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సంవత్సరం జనవరి 26న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలో నిర్వహించిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల మాదిరిగానే అన్ని ఏర్పాట్లు చేయాలని, వేడుకలకు వచ్చిన వారందరికి తాగునీరు, టెంట్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, ఉద్యానశాఖ అధికారి సాయిబాబా, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, సిపిఓ దశరథం, డిప్యూటి సీఈఓ మొగులప్ప, ఏపిడి శారద, డిపిఓ వెంకటేశ్వర్లు, ఉపకార్యా నిర్వాహక సమాచార ఇంజనీర్ ఇశ్రానాయక్, డీఈఓ రవిందర్, డిపిఓ వెంకటేశ్వర్లు, డిటిడబ్ల్యుఓ చత్రునాయక్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటి రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి ఎగురవేసే జాతీయ పతాకావిష్కరణ ప్రదేశాన్ని, సమావేశం నిర్వహించే స్థలాన్ని, ఇతర ఏర్పాట్ల కోసం స్థలాలను పరిశీలించారు.

## జగత్‌పల్లిలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**- అభివృద్ధి కార్యక్రమాలపై డాక్యుమెంటరీ ప్రదర్శన**



డాక్యుమెంటరీ ఫిలింను వీక్షిస్తున్న గ్రామస్థులు

**పెద్దమందడి,మే30,ప్రభాతవార్త:** పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామంలో మంగళవారం రాత్రి నిర్వహించిన టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతమైంది. వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శించిన డాక్యుమెంటరీ గ్రామ సభ ఆలోచింపజేసింది. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని కళ్లకు కట్టింటి. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, పెద్దమందడి సింగిల్‌విండో వైస్ చైర్మన్ కుమార్ యాదవ్, సర్పంచ్ అనంతమ్మ, ఉప సర్పంచ్ లత, ఎంపీటీసీ కురుమయ్య, టీఆర్ఎస్ నాయకులు గట్టు నాయుడు, మద్దిలేటి, బుచ్చన్న, చంద్రయ్య, భాస్కర్, పిట్టల నాగన్న, కృపానందంగౌడ్, దయానందగౌడ్, విష్ణు, వెంకటేష్, కేశవరెడ్డి, కృష్ణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు వేశారు.. క్యూరింగ్ చేయడం మరిచారు?!

**అమరచింత,మే30,ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని 4వ వార్డులో సీపీఐ పోరాట ఫలితంగా అధికారులు సీసీ రోడ్లు వేశారు. అయితే గత మూడు రోజుల క్రితం సీసీ రోడ్లు వేసి వాటికి క్యూరింగ్ చేయకుండా వదిలేశారని సీపీఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ ఆరోపించారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా సీసీ రోడ్లకు పగుళ్లు ఏర్పడ్డాయని అన్నారు. 4వ వార్డు దళిత కాలనీలో అధికారులు ఆగమేఘాల మీద ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్లు వేశారని ఆరోపించారు. సీసీ రోడ్లు క్యూరింగ్ చేయాలని డిమాండ్ చేశారు. అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం కిరణ్ కుతుబ్ పాల్గొన్నారు.



సీసీ రోడ్డును పరిశీలిస్తున్న దృశ్యం


# హజ్ యాత్ర విజయవంతం కావాలి

**● ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ**

**● మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి హజ్ యాత్రికులకు వైద్య పరీక్షలు**







**వనపర్తి వైద్య విభాగం,మే30,ప్రభాతవార్త:** ముస్లీంలు పవిత్రంగా భావించి చేసే హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో హజ్ యాత్ర చేస్తున్న ముస్లీం సోదరులకు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ చెకప్ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హజ్‌యాత్ర కోసంఅనేక ఏర్పాట్లు సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ప్రతి ముస్లీం సోదరుడు జీవితంలో ఒకసారైనా చేయాలనుకునే హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనదని, హజ్ యాత్ర పూర్తి చేసుకున్న తరువాత ప్రతిఒక్కరిలో సోదరభావం, సహనం, శాంతి, దానగుణం కలుగుతుందని అన్నారు. జిల్లా నుండి వెళ్తున్న హజ్ యాత్రకు ఆయన పలు సలహాలు సూచనలు చేశారు.

జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారులు హజ్ యాత్ర కు హెల్త్ స్క్రీనింగ్, బీపీ, దయాబెటిస్ వంటి అత్యవసర పరీక్షలు చేశారు. పోలియో ఇన్ఫ్లోయేంజ, మూనింజో కోకల్ వంటి వ్యాక్సిన్లు 36 మందికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిశంకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ పరిమళ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మధు, చంద్రయ్య, మహేష్, ఏఎన్ఎం ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతిని చాటేలా ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలు

**-దేశానికే ఆదర్శంగా తెలంగాణా సంక్షేమ పథకాలు**

**-తెలంగాణా విజయాలు నలుదిక్కులా చాటేలా దశాబ్ది ఉత్సవాలు**

**-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్,మే 30ప్రభాతవార్త**

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అనంతీరం జిల్లాల్లో అన్ని రంగాల్లో జరిగిన ప్రగతిని చాటేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం కొడంగల్ మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో కొడంగల్,కొడంగల్ మున్సిపల్,దౌల్తాబాద్ మండలాలకు సంబందించి తెలంగాణా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల అవగాహన సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.ప్రతే్యక తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి 9 సంవత్సరాల స్వయం పాలన పూర్తి చేసుకొని 10వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్బంగా జూన్ 2 నుంచి జూన్ 22 వరకు 21 రోజుల పాటు వైభవంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రతి రంగంలో దేశానికే ఆదర్శవంతంగా అద్భుత ఫలితాలు సాధించినట్లు చెప్పుకొచ్చారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించే గ్రామీణ అవార్డుల్లో తెలంగాణా అగ్రస్దానంలో నిలువడం జరిగిందన్నారు.దేశంలో ప్రప్రథమంగా ఇంటింటికి త్రాగునీరు అందించిన మిషన్ భగీరథ పథకం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రజలకు త్రాగునీరు,విద్యుత్ వంటి కనీస మౌలిక వసతులు కూడా లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తెలంగాణా రాష్ట్రం అవిర్భవించి 9 సంవత్సరాల ముగిసే నాటికి అన్ని రంగాల్లో సమూల మార్పులు సాధించామని,నీటి పారుదల రంగంలో సాధించిన ప్రగతికి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తాయని గుర్తుచేశారు.కరెంట్ కష్టాలతో ఇబ్బంది పడ్డ తెలంగాణా నేడు 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. నీటిపారుదల, విద్యుత్ రంగాల్లో సాధించిన విజయాల కారణంగా సాగు విస్తీర్ణం పెరిగి నేడు భూములకు భారమైన స్దాయిలో వరిపంట పండించడం జరుగుతుందన్నారు.గతంలో ప్రభుత్వ వైద్య రంగంపై ఉన్న అపోహాలను తొలగిస్తు ప్రజలకు భరోసా కల్పించేలా వైద్య రంగం అభివృద్ధి చేశామని,ప్రతి జిల్లాల్లో వైద్య కళాశాల ఏర్పాటు,మాతా శిశు సంరక్షణ అసుపత్రులు,డయాలసీస్ కేంద్రాలు,డయాగ్నిస్టిక్ హబ్,బస్తీ దవాఖానాలు,పల్లె దవాఖానాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని,కేసీఆర్ కిట్, కంటి వెలుగు లాంటి అద్భుత కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని చెప్పుకొచ్చారు.అలాగే విద్యా రంగం,గ్రామీణాబివృద్ధి,మున్సిపాలిటీల్లో అద్భుతమైన ప్రగతి సాధించామని,గ్రామీణ అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటిం చిన అవార్డుల్లో తెలంగాణా రాష్ట్రం అధిక సంఖ్యలో అవార్డులు రావడం జరగిం దన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజాప్రతినిధులు,అధికారుల సమన్వయంతో పని చేయడం వల్లనే ప్రతి రంగంలో తెలంగాణా అద్భుత ఫలితాలు సాధించిం దని,మన ప్రగతిని నలు దిక్కులా ఘనంగా చాటుతూ పకడ్బందీగా దశాబ్ది ఉత్స వాలు నిర్వహించాలని ఎమ్మెల్యే అన్నారు.కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్యే గురునా థ్‌రెడ్డి,కొడంగల్ మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,కొడంగల్,దౌల్తాబాద్ ఎంపీపీలు ముద్దప్ప దేశ్‌ముఖ్,పటేల్ విజయ్‌కుమార్,దౌల్తాబాద్ జడ్పీటీసీ కోట్ల మహిపాల్, మున్సిపల్ వైస్‌చెర్మేన్ ఉషా రాజేందర్,కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, రమేష్,రహేత్‌బేగం,మునీర్‌లతో పాటు ఆయా మండలాల అధికారులు పాండు,రవీందర్, నాయకులు దామోదర్‌రెడ్డి, బి.మో హన్‌రెడ్డి,సిద్దిలింగప్ప, పకీరప్ప,బస్వరాజ్, నరోత్తంరెడ్డి,భీములు పాల్గొన్నారు.

### బొంరాస్ పేట్ మండలంలో....

**బొంరాస్‌పేట్,మే 30ప్రభాతవార్త :** తెలంగాణా అవతరణ దినోత్సవం సందర్బంగా నిర్వహించనున్న తెలంగాణా దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణా అవతరణ దినోత్సవం సందర్బంగా దశాబ్ది ఉత్సవాలపై ప్రజా ప్రతినిధులు, అధికారులు,ముఖ్య నాయకులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గ వ్యాప్తంగా జూన్ 2 నుంచి 22వ తేది వరకు 21 రోజుల పాటు తెలంగాణా అవతరణ దినోత్సవం సందర్బంగా ప్రతి పల్లెన,ప్రతి వాడన ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించాలన్నారు.21 రోజుల పాటు నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ హేమీభాయి,పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు చాంద్‌పాషా,కోట్ల యాదగిరి,నాయకులు శేరినారాయణరెడ్డి,మహేందర్‌రెడ్డి,టీటీ.రామునాయక్,ఎంపీడీఓ పాండునాయక్‌లతో పాటు ఆయాశాఖల అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సభకు హాజరుకాకపోతే చర్యలు తప్పవు

**-మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి సీరియస్ వార్నింగ్**

**-మేడ్చల్ సర్వసభ్య సమావేశం**



మేడ్చల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి

**మేడ్చల్, మే 30. ప్రభాతవార్త ః**

మండల పరిషత్ సర్వ సభ్య సమావేశానికి హాజరు కాని అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నామని, అధికారులు సమావేశాలకు హజరు కాకపోవడంతో ప్రజా సమస్యల పరిష్కారికి ఆటంకం కలుగుతున్నదని మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు తమ నివేదికను సభ్యులకు వివరించారు. అందులో భాగంగా పలు సమస్యలపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. ముఖ్యంగా పాఠశాలల ప్రారంభం కాబోతున్న సందర్భంగా ప్రతి గ్రామానికి విద్యార్థులకు అవసరమగు బస్సులను నడుపాలని తెలియజేశారు. విద్యుత్ సమస్యలు అధికంగా ఉన్నాయని, స్థంబాలు లేకపోవడం, వేలాడుతున్న వైర్లను సరిచేయడంలో అధికారుల అలసత్యం ఉందని పలువురు అన్నారు. అనం తరం ఎంపిపి మాట్లాడుతూ గ్రామాలలోని సమస్యల పరిష్కారినికి ప్రజా ప్రతిని ధులతో అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. కాని మూడు నెలలకొకసారి నిర్వహించే సమావేశానికే అధికారులు సక్రమంగా రాకపోతే ఇక సమస్యలు ఎవరికి వివరిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడ అధికా రులు సమావేశాలకు హజరు కాలేదని, సభకు రాని అధికారులపై కలెక్టర్‌కు ఫి ర్యాదు చేస్తామని తెలిపారు. ఇక దశాబ్ది ఉత్సవాలను గ్రామాల్లో ఘనంగా నిర్వ హించి అన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కరంట్, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దళితబంధు, కులవృత్తుల వారిని ఆర్థిక సహయం కోసం లబ్ధిదారుల ఎంపికను సక్రమంగా చేపట్టే విదంగా చూడాలని కోరారు. రవాణ సౌకర్యం సక్రమంగా చేపట్టాలని, మహిళా సంఘం గ్రూపులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంబందిత అధికారులు ప్రణాళిక బద్దంగా కృషి చేయాలన్నారు. అనంతరం జడ్పిటిసి శైలజా విజయ నందరెడ్డి మాట్లాడుతూ సభలో లేవనెత్తిన సమస్యలను గ్రామాలకు వెళ్లి పరిష్కరించే విదంగా అధికారులు చర్యలు తీసుకోఆవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మావతి, వైస్ ఎంపిపి వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ సురేష్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

**ఘట్‌కేసర్, మే 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అధ్యక్షతన మంగళవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ పావనియాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా రా ష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తుందన్నారు. జూన్ 2వ తేదీ నుంచి 22 వరకు శతాబ్ది ఉత్సవాలలో రోజువారి కార్యక్రమాలను మున్సిపల్ నుంచి జరిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జూన్ 2న పతాకావిష్కరణతో ఉత్సవాలను ప్రారంభించాలని, జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం, 4న సురక్షా దినోత్సవం, 5న విద్యుత్ దినోత్సవం, 6న పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండుగ, 9న సంక్షేమ సంబురాలు, 10న సుపరిపాలన దినోత్సవం, 11న సాహిత్య దినోత్సవం, 12న తెలంగాణ రన్, 13న మహిళా సంక్షేమ దినోత్సవం, 14న వైద్యారోగ్య దినోత్సవం, 15న పల్లె ప్రగతి దినోత్సవం, 16న పట్టణ ప్రగతి దినోత్సవం, 17న గిరిజనోత్సవం, 18న మంచి నీళ్ల పండుగ, 19న హరితోత్సవం, 20న విద్యాదినోత్సవం, 21న ఆధ్యాత్మిక దినోత్సవం, 22న అమరుల సంస్మరణ కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. శతాబ్ది ఉత్సవాలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములై విజయవంతం చేసేలా అధికారులు చొరవ చూపాలని ఆమె కోరారు. ఈసమావేశంలో మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్లు బొక్క సంగీత, కొమ్మిడి అనురాధ, సల్లూరి నాగజ్యోతి, కడుపోల్ల మల్లేశ్, షేక్‌జహంగీర్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్‌సభ్యులు బొక్క సురేందర్‌రెడ్డి, బొట్టు అరుణ, పల్లె అరుణ, ఎస్‌కె.శౌకత్‌మియా, పర్యావరణ ఇంజనీర్ రాజేశ్, స్వచ్ఛసర్వేక్షన్ ఇంచార్జ్ యోగేశ్, వర్క్ఇన్‌స్పెక్టర్లు సన్నీ, రాకేశ్, బిల్‌కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

## సిఐ మహేందర్‌రెడ్డికి పార్టీల నాయకుల సన్మానాలు



ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్‌పార్టీ, టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, మే 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మహేందర్‌రెడ్డికి రాజకీయపార్టీల నాయకులు సన్మానాలు చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మున్సిపల్ కాంగ్రెస్, మండల టిడిపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. శాంతి, భద్రతల పరిరక్షణకు నాయకులు పోలీసులకు సహకరించి తగిన సమాచారం అందించాలని ఈసందర భంగా సీఐ కోరారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, నాయకులు శిష్టా సూర్యనారాయణ రావు, పాటి సురేందర్‌రెడ్డి, మడ్డి రాముగౌడ్‌లు కలువగా కాంగ్రెస్ పార్టీ నుంచి పట్టణ అధ్యక్షులు ఉల్లి అంజనేయులు, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవ రెడ్డి, మాజీ వార్డుసభ్యులు మామిండ్ల ముత్యాలుయాదవ్, నాయకులు బొక్క సత్తిరెడ్డి, కట్కూరి నర్సింగ్‌రావు, ఎం.ఎ.ఫారూఖ్, సురేశ్‌గౌడ్, బొక్క ప్రభాకర్‌రెడ్డి, కట్ట సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**దోమ.మే 30 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఉదన్‌రావుపల్లి గ్రామానికి పుట్టి రవి రాజేంద్రనగర్ డిప్యూటి తహాసిల్దార్‌గా పనిచేస్తున్నాడు.వారి నాన్నమ్మ అయిన పుట్టి నర్సమ్మ (90) అనారోగ్యంతో ఆదివారం నాడు మృతి చెందింది.ఈ విషయం తెలుకున్న పర్గి మాజి ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డి సోమవారం నాడు గ్రామానికి చేరుకొని వారి నివాసానికి వెళ్ళి మృతురాలి కుటుంబాన్ని పరమార్శించారు.ఈ కార్యక్రమంలో దోమ మాజి సర్పంచ్ రాంచం ద్రారెడ్డి, దోమ మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి,పిఏసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య,రుక్మద్దీన్,తదితరులు పాల్గోన్నారు.

## నేడు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో పర్యటించనున్న మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, మే 30, ప్రభాతవార్త**

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి బుధవారం ఉదయం పర్యటించనున్నారు. శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో, అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలోని పోతారం, మూడుచింతలపల్లి, లక్ష్మాపూర్, ఉద్దెమర్రి, అద్రాస్‌పల్లి, జగ్గంగూడ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మంత్రి చేయనున్నారు. మంత్రి మల్లారెడ్డి ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఆయా గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేయనున్నారు. శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లు బాయిబాబు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్‌లు పేర్కొంటూ మండల పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో మంత్రి మల్లారెడ్డి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నందున ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలను పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డి పర్యటిస్తున్నందున ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్‌లు కోరారు. లక్ష్మాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు శ్రీరాములగుట్ట ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు జరుగుతున్నందున మంత్రి మల్లారెడ్డి పాల్గొననున్నారు.

## శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో అన్నదానం

**శామీర్‌పేట, మే 30, ప్రభాతవార్త :** శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.ఆ తరువాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.దాతల సహకారంతో అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు,రాజీవ్‌రహదారిన వెళ్లె వివిధ గ్రామాల,ప్రాంతాల భక్తులు విచ్చేసి అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



.శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తజనం

## పౌర హక్కులపై అవగాహన అవసరం

**-ఎస్ఐ సంతోష్ కుమార్**



పౌరహక్కులపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సంతోష్ కుమార్

**ధారుర్ మే30,ప్రభాతవార్త :**

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కుమార్ పల్లి గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ...హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు.కుల వివక్ష,అంటరానితనాన్ని నిర్మూలించాలని ,అన్ని కులాల వారితో సోదరభావంతో మెలగాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ వీరేశం,పంచాయతీ కార్యదర్శి యోగిత,సర్పంచ్ శ్రీనివాస్ ,శంకర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించాలి

**-మహిళ మోర్చా అధ్యక్షురాలు సుజాత గౌడ్**



**శంషాబాద్ మే30,ప్రభాతవార్త :**

ఇంటింటికి బిజెపి పేరుతో చేపట్టే కార్యక్రమాన్ని మహిళా మోర్చా నాయకులు విజయవంతం చేయాలని జిల్లా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షులు సుజాత సూచించారు.శంషాబాద్ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు కోదూరు కుమారి ఆధ్వర్యంలో శంషాబాద్‌లో మంగళవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ ప్రేమ్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నందకిషోర్,జిల్లా అధ్యక్షురాలు సుజాత హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావడానికి బిజెపికి పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.బిజెపి నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు మహిళా మోర్చా నాయకులు ప్రతి మహిళను కలిసి బిజెపి సిద్ధాంతాలు విధానాలు దేశ రక్షణ కోసం మహిళల రక్షణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించాలని సూచించారు.భారత ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి దేశ ప్రజలు ఆకర్షితులై బిజెపికి పట్టం కడుతున్నారని తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని సుజాత అన్నారు.బిజెపి విజయంలో మహిళలు కీలక పాత్ర వహించాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు డాక్టర్ మాలతి,మహిళా మోర్చా నాయకులు ఇందిరా,రమ,లక్ష్మి,వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా పవన్ కుమార్



ఘట్‌కేసర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి చేతుల మీదుగా నియమాకపు అందుకుంటున్న పవన్ కుమార్

**ఘట్‌కేసర్ రూరల్, మే 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శిగా డోలి పవన్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. ఇట్టి నియమాకపు పత్రాన్ని అవుశాపూర్‌లో జరిగిన పార్టీ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి. విక్రం రెడ్డి చేతుల మీదుగా మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ రావు పవన్‌కుమార్‌కు అందజేసినట్లు తెలిపారు. మండలంలో పార్టీ విస్తరణ కొరకు కొత్తగా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నియమాకం చేపట్టినట్లు తెలిపారు.

## బిజెపితోనే అభివృద్ధి సాధ్యం



కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మహిళా మోర్చా అధ్యక్షురాలు

**తాండూరు, మే 30, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత అన్నారు. మంగళవారం జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత, బషీరాబాద్ మండల అధ్యక్షురాలు వీరమణి, జిల్లా ఉపాధ్యక్షురాలు హారతి, తాండూరు పట్టణ అధ్యక్షురాలు ఉమాదేవి, మండల అధ్యక్షురాలు వెంకటమ్మ, లావణ్య, భువనేశ్వరి, అనిత, స్వాతి, కవిత తదితరులు బషీరాబాద్‌తో పాటు కంసాన్‌పల్లి, మైల్వార్, మంతన్‌గౌడ్ తండా తదితర గ్రామాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రధాని నరేంద్ర మోడి నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు.

## పట్నం క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేయాలి

**-మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు**

**పెద్దేముల్, మే 30, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై పది సంవత్సరాలు కావస్తున్నందున పట్నం మహేందర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నమెంటును విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు డివై నర్సిములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివై నర్సిములు మాట్లాడుతూ పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో జూన్ 1 తేదిన పట్నం రినిష్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.50 వేలు, రెండవ బహుమతిగా రూ. 25 వేలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి ఆయా గ్రామాల క్రీడాకారులు, అభిమానులు,ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్ఆర్ఆర్‌లో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలి



నాగారం మున్సిపల్ పరిధిలో ఆర్ఆర్ఆర్‌లో భాగంగా చెత్తను సేకరిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి

**కీసర,మే30,ప్రభాతవార్తః**

"మేరీ లైఫ్ మేరీ స్వచ్ఛ షహర్" లో భాగంగా ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్,రీయూస్,రీ సైకిల్) కార్యక్రమంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులోని సత్యనారాయణ కాలనీ,న్యూ హనుమాన్‌నగర్ కాలనీలలో ఆర్ఆర్ఆర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ అన్ని వార్డుల ప్రజలు పిల్లలు వారి చదువు పూర్తయిన లేదా అనవసర పుస్తకాలు ఆర్ఆర్ఆర్ సెంటర్‌ల వద్ద ఇచ్చి కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.మున్సిపల్ ప్రజలు ఇంట్లోని డ్రై వేస్ట్ సంబంధ వస్తువులైన పుస్తకాలు, అట్టముక్కలు,పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు,వాడబడిన బట్టలు,కర్ర వస్తువులు,ప్లాస్టిక్ వస్తువులు 17వ వార్డు ఆర్ఆర్ఆర్ సెంటర్ వద్ద ఇవ్వడం జరిగింది. ఆర్ఆర్ఆర్ కార్యక్రమంలో భాగంగా అట్టముక్కలు వంటివి 3200 కిలోలు,బట్టలు 6800 కిలోలు,ప్లాస్టిక్ వస్తువులు 3900 కిలోలు,ఎలక్ట్రానిక్ వస్తువులు 1000 కిలోలు సేకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీల అధ్యక్షులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రతినిధులు, విద్యార్థులు

**తాండూరు, మే 30, ప్రభాతవార్త :** విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షులు, తాండూరు పీపుల్స్ డిగ్రీ కళాశాల అధ్యక్షులు రమేష్ మహారాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని మినీ భూకైలాస్ ఫంక్షన్ హాల్‌లో పీపుల్స్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల అధ్యక్షులు రమేష్ మహరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, శ్రద్ధతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యవర్గ సభ్యులు ధారాసింగ్, జనార్ధన్‌రెడ్డి, వి. నర్సింలు, ప్రిన్సిపాల్ సత్యానంద్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరీరక్షణ అందరి బాధ్యత : ఎంపిపి



అవుశాపూర్‌లో పర్యావరణ పరీరక్షణ కొరకై ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ కావేరి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 30, ప్రభాతవార్త:**

పర్యావరణ పరీరక్షణ మన అందరి బాధ్యతయని ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పర్యావరణ పరీరక్షణపై గ్రామ పంచాయతీ సర్పంచ్‌తో పాటు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీపీ పర్యావరణ పరీరక్షణపై ప్రతిజ్ఞ చేసిన అనంతరం మాట్లాడుతూ ముంచుకొస్తున్న పర్యావరణ ముప్పు కారణంగా ఇప్పటికే జంతువులు, పక్షులు క్రమంగా అంతరించి పోతున్నాయని అన్నారు. అడవులు తరుగుతున్నాయి. నివాస ప్రాంతాలు పెరుగుతున్నాయని అన్నారు. పర్యావరణం అంటే గాలి, నీరు, చెట్లు జీవ జంతుజాతుల రూపంలో మన చుట్టూ ఉన్నతి ప్రకృతియని అన్నారు. ఇది మానవ మనుగడకు, అభివృద్ధికి పర్యావరణం దోహదపడుతుందని అన్నారు. పర్యావరణాణ్ని పరీరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. కావేరి, ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు బి. శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు నర్సింహ, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, వామన్, సత్యనారాయణ, చింటు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సర్పంచ్ ఆర్థిక సహాయం

**బొంరాస్‌పేట్/కొడంగల్ మే30ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తనవంతు కృషి చేస్తానని సర్పంచ్ మహేందర్ అన్నారు.మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి,కొత్తూర్ గ్రామాల యువకుల మధ్య మంగళవారం క్రికెట్ మ్యాచ్ సందర్భంగా మన గ్రామంలో క్రికెట్ అడే క్రీడాకారులకు క్రికెట్ కిట్ అందించాలని యువకులు సర్పంచ్‌ను అడగడంతో స్పందించిన సర్పంచ్ మహేందర్ క్రీడలు అడుకునేందుకు అవసరమైయ్యే సామగ్రికి సంభందించి ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్బంగా క్రికెట్ కిట్‌నుమాజీ సర్పంచ్ గుణశేఖర్ యవకులకు అందించడంతో క్రీడాకారులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

**గురుకులాకు ఎంపికైన రెయిన్ బో పాఠశాల విద్యార్థులు ః**

బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని రెయినన్ బో పాఠశాలకు చెందిన విద్యార్ధులు శ్రీధర్,గౌతమ్,అదిత్య,ప్రవీణ్‌లు 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పి.రాఘవేందర్‌యాదవ్ తెలిపారు.ఇందుకుగాను గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్దులను ఆయన అభినందించారు.అలాగే కొడంగల్ మండలంలోని అంగడిరైచూర్ నవీనసాయి పాఠశాల నుంచి గత ఏప్రిల్ 23న నిర్వహించిన 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలకు పాఠశాల నుంచి 85 మంది విద్యార్దులు హాజరుకాగా అందులో 60 మంది విద్యార్దులు గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి మొదటి విడతలో సీట్లు సంపాదించినట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు రవి తెలిపారు.ఇందుకుగాను విద్యార్దులను ఆయన అభినందించారు.అలాగే కొడంగల్ మండలంలోని రుద్రారంకు చెందిన ఆదర్శ విద్యాలయం నుంచి 5వ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు 22 మంది విద్యార్దులు హాజరుకాగా అందులో 19 మంది విద్యార్దులు ఉత్తీర్ణత సాధించి సీట్లు సంపాదించినట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు వెంకటేష్ తెలిపారు.ఇందుకుగాను గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్దులను ప్రధానోపాద్యాయులు,ఉపాద్యాయ బృందం అభినందించారు.



క్రీడాకారులకు క్రికెట్ బ్యాట్‌లను అందిస్తున్న సర్పంచ్